# యూనిట్ 3 12. పాలపిట్ట - సజ్జకంకి



మా ఊరి చెరువుగట్టుమీద ఒక చెట్టు ఉంది. ఆ చెట్టుమీద ఒక పాలపిట్ట గూడు కట్టుకొని ఉంది. దాని పిల్లలు నాలుగు బుజ్జిపిట్టలు. ఆ బుజ్జిపిట్టలు చూడముచ్చటగా ఉంటాయి. వాటి అచ్చటా ముచ్చటా చూసుకొంటూ పాలపిట్ట సంతోషంగా ఉండేది. ఆ చెట్టు పక్కనే ఒక సజ్జచేను ఉంది.

ఒకనాడు ఆ సజ్జకంకిని తెచ్చింది పాలపిట్ట. తన బుజ్జిపిట్టలకు పెట్టింది. కానీ ఆ సజ్జగింజలు చాలా గట్టిగా ఉన్నాయి. బుజ్జిపిట్టలు తినలేకపోయాయి. ఒకరోజు అనుకోకుండా సజ్జకంకి జారి చెట్టుకింద ఉన్న మంటలో పడింది. మంట ఆరిపోయాక పాలపిట్ట సజ్జకంకిని తీసి గింజలను బుజ్జిపిట్టలకు పెట్టింది. అవి కరకరలాడుతూ రుచిగా ఉండేసరికి బుజ్జిపిట్టలు లొట్టలువేసుకొంటూ ఆరగించాయి. అప్పుడు పాలపిట్ట ఇంతకాలం పచ్చిగింజలు తిన్నా ఇంత రుచిగా లేవు. కాల్చి తింటేనే రుచిగా ఉంటాయని అనుకుంది. ఓహో! అందుకేనేమో ఈ మనుషులు వేరుసెనగ గింజలు వేయించుకొని తింటారని అనుకుంది.





## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఉన్న చిత్రం చూసి దానిలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.

(ఆ) మీకు సజ్జకంకులు ఇష్టమేనా? ఇంకా ఏమేమి ఇష్టం?

(ఇ) పక్షులలో మీకు ఏ పక్షులు ఇష్టం? ఎందుకు?

(ఈ) కింది చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| చెట్టు | పుట్ట | పిట్ట | పెట్టె | బుట్ట |
|  |  |  |  |  |
| సజ్జకంకి | గజ్జెలు | బజ్జీలు | బుజ్జిపాప | దర్జీ |
|  |  |  |  |  |
| నిచ్చెన | కుచ్చులజడ | రచ్చబండ | పిచ్చుక | పుచ్చకాయ |

© SCERT not to be republished

### II చదవండి



(అ) ్జ, ్ట, ్చ ఒత్తులున్న అక్షరాలు చేరిన పదాలను పాఠంలో గుర్తించండి. "◯" చుట్టండి.

(ఆ) కింది పదాలు చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అట్ట | గట్టి | చెట్టు | సజ్జ | బుజ్జాయి | మచ్చ | పుచ్చకాయ |
| కట్ట | మట్టి | కట్టెలు | మజ్జిగ | బజ్జీలు | పచ్చిక | పిచ్చి |
| తట్ట | ఉట్టి | పట్టాలు | గుజ్జ | గజ్జెలు | కుచ్చులు | పిచ్చుక |
| బట్ట | పుట్టి | పొట్టేలు | బుజ్జి | కజ్జికాయ | నిచ్చెన | చిచ్చు |

(ఇ) కింది వాక్యాలు చదవండి.

1. బుజ్జిపాప కాలికి గజ్జెలు కట్టింది.
2. పిచ్చుక చెట్టుపైన గూడు కట్టింది.
3. పచ్చని పంటచేలో బుజ్జిమేక ఉంది.
4. నాకు మిరపకాయ బజ్జీలంటే ఇష్టం.
5. వేపచెట్టుమీద తేనెతుట్టె ఉంది.

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాలను చదవండి. వాటి గుణింతాలు రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ | చ | చా | చి | చీ | చు | చూ | చె | చే | చై | చొ | చో | చౌ | చం |
| చ్చ | చ్చ | చ్చా | | | | | | | | | | | |
| జ | జ | జా | జి | జీ | జు | జూ | జె | జే | జై | జొ | జో | జౌ | జం |
| జ్జ | జ్జ | జ్జా | | | | | | | | | | | |
| ట | ట | టా | టి | టీ | టు | టూ | టె | టే | టై | టొ | టో | టౌ | టం |
| ట్ట | ట్ట | ట్టా | | | | | | | | | | | |

(ఆ) ' ్ట, ్జ, ్చ ' ఒత్తులను సరైన చోట చేర్చి చదవండి. రాయండి.

ఉదా: చీపురు కట – చీపురు కట్ట

| | | | |
|---|---|---|---|
| పాలపిట | – | చెటాపటాలు | – |
| వేపచెటు | – | తేనెపటు | – |
| కాలిగజె | – | గచకాయ | – |
| బుజిపాప | – | రచబండ | – |
| సజచేను | – | బచలికూర | – |
| మామిడి గుజు | – | పచనిపైరు | – |

(ఇ) కింది పదాలను చదవండి. తేడాను గమనించండి.

ఇషం – ఇష్టం    ఖరు – ఖర్చు    దరీ – దర్జీ

© SCERT not to be republished

(ఈ) కింది పదాలకు గీతగీసిన అక్షరానికి 'ట' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: ఇష | – | ఇష్టం | పుషి | – |
| కషం | – | | పోసాఫీసు | – |
| నషం | – | | దుషుడు | – |

(ఉ) కింది గీత గీసిన అక్షరాలకు 'చ' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: ఖరు | – | ఖర్చు | మారి | – |
| అరన | – | | చరి | – |
| కురీ | – | | మిరి | – |

(ఊ) కింది గీతగీసిన అక్షరాలకు 'జ' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: దరీ | – | దర్జీ | దరా | – |
| ఆరన | – | | గరన | – |

(ఎ) కింది వాక్యాలలో కొన్ని మాటలకు ఒత్తులు లోపించాయి. వాటిని చేర్చి చదవండి. రాయండి.

1. మంది పెరిగితే మజిగ పలచన.

______________________

2. పదో తరగతి పరీక్షలు మారిలో జరుగుతాయి.

______________________

3. రంగాపురంలో పోసాఫీసు ఉంది.

______________________

4. తాత కురీ విరిగిపోయింది.

______________________

5. పిచుక లంటేను, పాలపిట లంటేను నాకు ఇషం.

______________________

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) చెట్టుబొమ్మ గీయండి. చెట్టుకు పండ్లు వేయండి. చెట్టు కొమ్మలపైన చిలక బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.

©SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) పాఠంలోని బొమ్మలకు పదాలను ఇతర భాషలలో చెప్పండి. రాయండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | సూచనలకు తగిన బొమ్మను గీయగలను. | ఔను / కాదు |
| 6. | పాఠంలో నేర్చుకున్న పదాలను ఇతర భాషలలో చెప్పగలను, రాయగలను. | ఔను / కాదు |